జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

శనివారం | 14 | మార్చి | 2026 ◆ పేజీలు : 12




# గిరిజన సంక్షేమ భవన్ లో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

- మహిళల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో శుక్రవారం రోజున

మిగతా 2 లో...



# కమలాపూర్ లో ... గంజాయి విజృంభణ

6 లో..

నేటి భారతదేశం వివిధ రంగాల్లో దూసుకుపోతుందని పలువురు విశ్లేషిస్తుంటే.. గ్రామాల్లో డ్రగ్స్, గంజాయి యువతకు అలవాటై వారి ఆరోగ్యంతో పాటు కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయి. గంజాయి మత్తు జీవితాన్ని నాశనం చేస్తుందని తెలియక యువత బానిసై.. తల్లిదండ్రులపై, డబ్బులు ఇవ్వని వారిపై విచక్షణా రహితంగా దాడులు చేస్తున్నారు కొందరు ప్రబుద్ధులు. గ్రామాల్లోకి విచ్చలవిడిగా గంజాయి చొరబడి అమ్మకాలు జరుగుతుంటే గ్రామ యువత గంజాయి కొనుగోలు చేసి సేవిస్తుంటే తమ పరువు ఎక్కడ పోతుందోనని తల్లిదండ్రులు విషయం తెలిసిన బయటికి పొక్కనివ్వడం లేదు. యువతను సన్మార్గంలో నడిపించాల్సిన ఇటు తల్లిదండ్రులు అటు అధికారులు విఫలమవుతున్న ఘటనలు హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది.

● కమలాపూర్, ప్రజాజ్యోతి

- బహిర్గతంగా సేవిస్తున్న ఇతర రాష్ట్రాల వలసదారులు..!
- గంజాయి తాగి బీభత్సం సృష్టిస్తున్న వ్యక్తులు..
- ఆకర్షితుల వుతున్న యువత.. మత్తుకు బానిసవుతున్న వైనం..!
- పర్యవేక్షించాల్సిన అధికారులు విఫలం..!



# మహిళ సర్పంచ్.. ఆత్మహత్యాయత్నం

## - ఉప సర్పంచ్ వేధింపులు తాళలేక ఆవేదన

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మండలం జాకారం గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్‌తో నెలకొన్న విభేదాలు తీవ్రరూపం దాల్చి, మహిళా సర్పంచ్ ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడంతో గ్రామంలో ఆందోళన నెలకొంది.

**ఉప సర్పంచ్ వేధింపులే కారణమా...?**

గ్రామంలో ఉప సర్పంచ్‌గా ఉన్న తనకు గ్రామ పంచాయతీలో ప్రత్యేక గుర్తింపు కల్పించాలని,తన కోసం ప్రత్యేకంగా గది ఏర్పాటు చేసి చాంబర్ ఏర్పాటు చేయాలని సర్పంచ్‌పై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.ఈ క్రమంలో తాను సొంతంగా కొనుగోలు చేసిన కుర్చీలు,టేబుళ్లు పెట్టుకునేందుకు ప్రత్యేక గది ఇవ్వాలని పలుమార్లు డిమాండ్ చేసినట్లు వార్డు మెంబర్లు చెబుతున్నారు.ఈ విషయంపై సర్పంచ్‌తో తరచూ వాగ్వాదాలు జరుగుతుండగా,గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించిన

మిగతా 2 లో...

# జనాభా గణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




2 లో...

# గ్యాస్ సరఫరాపై అపోహలు వద్దు

- బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
- అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు
- జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి
- రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**వరంగల్ కలెక్టరేట్ మార్చి 13 (ప్రజా జ్యోతి ):** గ్యాస్‌సిలిండర్లపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతో ఈ దుస్థితి ఏర్పడిందని, గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు, ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ పర్యవేక్షణ జరుగుతుందని మంత్రి తెలిపారు. అమెరికా-ఇరాన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందర గోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందర గోళం

మిగతా 2 లో...

## గిరిజన సంక్షేమ భవన్ లో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం





(మొదటి పేజీ తరువాయి...)

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించారు. గిరిజన సంక్షేమ భవన్‌లో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీదర్ బాబు మాట్లాడుతూ మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా సంఘాలకు ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.మహిళలు శిక్షణతో పాటు ఉత్పత్తి సాధనకు కూడా మహిళలు కృషి చేయాలని సూచించారు. త్వరలోనే కాటారం, మంథని ప్రాంతంలో గార్మెంట్స్ చిన్న ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మహాదేవపూర్ ప్రాంతంలో అగరుబత్తుల తయారీకి సంబంధించిన పెద్ద అగరు వత్తుల కంపెనీ ద్వారా మహిళలకు శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.మహిళా శక్తి క్యాంటీన్లు సక్రమంగా నిర్వహించకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు త్వరలోనే పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు, వాటి నిర్వహణకు అవసరమైన శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. అలిమ్ సమస్త సంస్థ మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలను ముందుకు తీసుకెళ్తోందని మంత్రి అభినందించారు. వయాట్రీస్ మరియు అలిమ్ సంస్థల ద్వారా మూడు మండలాల్లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కుట్టిన వస్త్రాలను మార్కెటింగ్ చేయడానికి కూడా అలిమ్ సంస్థ ముందుకు రావాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, గ్రంధాలయాలు సంస్థ చైర్మన్ రాజబాబు, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి , గ్రంధాలయాల సంస్థ చైర్మన్ రాజబాబు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్, సర్పంచ్ హసీనా భాను తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి...)

బిల్లులపై సంతకాలు చేయడం విషయంలో కూడా ఉప సర్పంచ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

**మహిళా సర్పంచ్‌పై ఒత్తిడి..**

గ్రామ అవసరాల కోసం చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయడాన్ని ప్రశ్నిస్తూ,ప్రతి చిన్న విషయాన్ని సమస్యగా మారుస్తూ ఉప సర్పంచ్, అతని తమ్ముడు కలిసి తనపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని,మహిళా సర్పంచ్ కావడంతో తనను అవమానపరిచేవిధంగా ప్రవర్తిస్తూ మానసిక వేధింపులకు గురిచేస్తూ ఉన్నారని జాకారం సర్పంచ్ సమత ఆరోపిస్తుంది.ఈ వేధింపులను తట్టుకోలేక తీవ్ర మనస్థాపానికి గురైన సర్పంచ్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.కుటుంబ సభ్యులు వెంటనే గమనించి సర్పంచ్ ను ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ క్రమంలో వెంటనే వైద్యులు పరీక్షించి, వైద్యచికిత్సలు అందించారు. ప్రస్తుతం బాధితురాలు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

**జాకారం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు..**

ఈ ఘటన బయటకు రావడంతో జాకారం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.మహిళా ప్రజా ప్రతినిధిపై ఇలాంటి వేధింపులు జరిగాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంఘటనపై అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్యాస్ సరఫరాపై అపోహలు వద్దు

(మొదటి పేజీ తరువాయి...)

చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని, గృహ వినియోగ దారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్ర స్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందర గోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యా



సంస్థలకు, వృద్దాశ్రమాలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని అన్నారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని,కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకొకసారి , గ్రామీణ 45 రోజులకు ఒక మారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీలు,ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని, పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.సంధ్యా రాణి, డిసిపి అంకిత్ కుమార్ లతో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జనాభా గణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ కలెక్టరేట్ మార్చి 13 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జనాభా గణన–2027 నిర్వహణపై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్ధమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పని సరిగా పాటించాలన్నారు. జనాభా గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించ బడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్) మరియు గృహాల గణన నిర్వహించ బడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుంది. రెండవ దశలో జనాభా గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగు నీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి చంద్రకళ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జనాభా గణన విభాగం హైదరాబాద్‌కు చెందిన సంయుక్త సంచాలకులు డి. సుబ్బరాజు, గణాంక అధికారి ఎస్. సతీష్ మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, డిఆర్ ఓ విజయలక్ష్మి , జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి,సిపిఓ చంద్రకళ, ఆర్డీఓలు సుమా, ఉమారాణి, మునిసిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాణా బస్తాల వితరణ



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 13** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు గోశాల గోమాతలకు గణపురం మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన తోట కుమారస్వామి, కవిత దంపతులు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా తోట కుమారస్వామి కవిత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళు గోశాలకు దాన బస్తాలను అందజేసిన తోట కుమారస్వామి, కవిత ఎంబడి సురేష్, శాన్విక దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# నాణ్యమైన విత్తనాలు అందించాలి

- రాష్ట్ర అభివృద్ధిలో డీలర్స్ పాత్ర కీలకం
- సన్మాన సభలో నాగుర్ల



**వరంగల్ సిటీ మార్చి 13, (ప్రజా జ్యోతి):** రైతు లకు నాణ్యమైన విత్తనాలు అందిస్తేనే డీలర్స్ ను ఎక్కువగా నమ్ముతారని, రాష్ట్రా అభివృద్ధిలో డీలర్స్ పాత్ర కీలకమని తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్,డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. వరంగల్ నుండి శివనగర్ లో గల ది వరంగల్ ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్,డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు సభా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల ఎన్నికైన నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయాన్ని కొనసాగించాల్సినటువంటి బాధ్యత డీలర్ల అందరి పైన ఉందని, దీన్ని తప్పకుండా పాటించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. కార్యవర్గంలో చర్చించి నిర్ణయం తీసుకున్న తర్వాత ఆ నిర్ణయాన్ని కట్టుబడి, ఆ నిర్ణయం పట్ల మనమందరం కూడా తన వంతు పాత్రను పోషించాలన్నారు. జై జవాన్ జై కిసాన్...నిజంగా మనం కూడా రైతు రాజు కావడానికి మన వంతు పాత్ర ఉందన్నారు.ఫస్ట్ మనం పాటించాల్సింది క్వాలిటీ.రైతుకు మనం వెన్ను దండగా ఉండాల్సినటువంటి బాధ్యత మన పైన ఉంది.రైతులకు అందుబాటులో ఉండి నాణ్యమైన విత్తనాలు, నాణ్యమైన పురుగు మందులు అందించాలన్నారు. క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావద్దని, నాణ్యమైనటువంటి కంపెనీ విత్తనాలను మాత్రమే రైతులకు అందించాలని మీ అందరికీ కోరుకుంటున్నానని అన్నారు. విత్తనాన్ని చెక్ చేసిన తర్వాతనే మనం రైతుకు అమ్మాలి తప్ప, మన ఏ విత్తనాన్ని గాని, ఏ పురుగుమందు గానీ ఏదైనా కూడా ట్రయాల్ చూడకుండా ప్రమోట్ చేయవద్దని విషయాన్ని తెలిపారు. రైతుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందన్న విషయాన్ని కూడా ఈ సభా సందర్భంగా గుర్తు చేశారు. మండల స్థాయి, జిల్లా స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు కూడా కమిటీలను పటిష్టం చేయాల్సినటువంటి పరిస్థితి ఉందని,అవన్నీ కూడా జిల్లాల వారిగా ఇంకా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని,వరంగల్ జిల్లాలో మాదిరిగా మన ఆత్మగౌరవ భవనాన్ని రాష్ట్ర స్థాయిలో కూడా తప్పకుండా భవన నిర్మాణం మీ అందరి సహకారంతోటి పూర్తి చేస్తానని అన్నారు.. ఎవరైనా వచ్చినా కూడా ఒక రెస్ట్ తీసుకోవడానికి కొన్ని రూమ్స్ ఇవ్వాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించుకున్నామని, తప్పకుండా మీ అందరి యొక్క సహకారం తో బిల్డింగ్ నిర్మాణాన్ని చేసి తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామడుగు మనోహర్ మాట్లాడుతూ డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్ కు ఎటువంటి కష్టమొచ్చినా అండగా ఉండాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు కూడా పని చేయకూడదని అన్నారు.రాష్ట్ర కోశాధికారి సిద్ధి నాగరాజు మాట్లాడుతూ భవన నిర్మాణానికి కావలసినటువంటి నిధులను సేకరించి భవన నిర్మాణం త్వరలో చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొద్ది రెడ్డి నరసింహా రెడ్డి,రాష్ట్ర నాయకులు సత్యనారాయణ రెడ్డి,కేదారి,పాండురంగయ్య, వివిధ జిల్లాల నాయకులు శ్రీనివాస్ లాహోటి,మాడిశెట్టి అశోక్,శేఖర్,రతన్,రాజేందర్ రెడ్డి, రమేష్,రవి, శ్రీను, అమూల్య ప్రవీణ్,సదానందం,మురళి తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చూపాలి

- కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి






**పరకాల,మార్చి 13, (ప్రజా జ్యోతి ):** శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని పరకాల మున్సిపాలిటీ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. పరకాల పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, పట్టణ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజల సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే తాగునీరు, పారిశుధ్యం, తదితరా అంశాలపై చర్చించారు. పట్టణ కేంద్రంలో పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# మా గ్రామంలో మరో క్రషర్ వద్దు

- ఒక గుట్టను మింగేశారు, మరో గుట్టపై కన్నేస్తారా..?
- తాసిల్దార్ కి వినతి



**శాయంపేట మార్చి 13 ప్రజా జ్యోతి :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామ శివారులో ప్రకృతి సిద్ధమైన గుట్టలను అక్రమంగా తవ్వేస్తూ, కొత్తగా మరో స్టోన్ క్రషర్ ఏర్పాటు చేసేందుకు జరుగుతున్న సన్నాహాలపై గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఈ మేరకు శుక్రవారం పత్తిపాక ఉప సర్పంచ్ తుడుం రాజు, వార్డు మెంబర్లు నాలికె వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల సారయ్య, గజ్జి రాజు, అంకేశ్వరపు సాయి లక్ష్మి, కొడిమాల మహేందర్, గజ్జి రమేష్, గడ్డమీది హారతి కర్ణాకర్, చిట్టిరెడ్డి పద్మ జంగారెడ్డి, ఐరబోయిన స్వప్న రాజు, కందగట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి రాజు లిఖితపూర్వకంగా సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో ఉన్న పాత క్రషర్ వల్ల ఒక పెద్ద గుట్ట పూర్తిగా కనుమరుగైందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గుట్ట అడుగు భాగం వరకు పాతాళాన్ని తలపించేలా తవ్వేశారని, ఇప్పుడు మరో కొత్త గుట్టపై క్రషర్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేయడం దారుణమని మండిపడ్డారు. ఈ అక్రమ ప్రక్రియను వెంటనే విరమించుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.కొత్త క్రషర్ ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని, గ్రామ పంచాయతీ పాలకవర్గం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. పాత క్రషర్, డాంబర్ ప్లాంట్ వల్ల ఇళ్లు పగుళ్లు పడుతున్నాయని, విచ్చలవిడి బ్లాస్టింగ్స్ వల్ల జనం భయం గుప్పిట్లో బతుకుతున్నారని వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పాత క్రషర్‌ను తక్షణమే నిలిపివేయాలని, కొత్త క్రషర్ ఏర్పాటు ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పత్తిపాక గ్రామ శివారులో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ ప్రయోజనాలను పక్కన బెట్టి క్రషర్లకు సహకరించాలని చూసే ఏ నాయకుడైనా తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ప్రకృతిని కాపాడుకోవడానికి, రైతుల పొలాలను రక్షించుకోవడానికి ప్రజలంతా ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు.

# అడవి పందుల వల్ల మొక్కజొన్న పంటలు నాశనం, రైతుల ఆవేదన



**శాయంపేట మార్చి 13 ప్రజా జ్యోతి :** అడవి పందుల బీభత్సానికి మొక్కజొన్న పంటలు నాశనం అవుతున్నాయని రైతులు భారీ ఎత్తున నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో అడవి పందుల బీభత్సం రోజురోజుకు పెరుగుతోంది. గ్రామానికి చెందిన రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటలను అడవి పందులు తీవ్రంగా నాశనం చేస్తున్నాయి. రాత్రి వేళల్లో గుంపులుగా పొలాల్లోకి దూసుకొస్తున్న అడవి పందులు పంటను పీకి, తొక్కి పూర్తిగా పాడుచేస్తుండటంతో రైతు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయానికి ఇలా నాశనం కావడం చాలా బాధాకరం అని రైతులు వాపోతున్నారు. పంట కోతకు దగ్గరగా ఉన్న సమయంలో అడవి పందులు ఇలా పంటను పాడుచేయడంతో రైతులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. రైతులు రాత్రంతా పొలాల్లో కాపలా కాస్తూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు.కాబట్టి సంబంధిత అటవీ శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి అడవి పందులను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు. అలాగే నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తక్షణమే పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## జనగణన ప్రభుత్వ పథకాల అమలు, దేశాభివృద్ధికి కీలకం

**ఆత్మకూరు, మార్చి 13 (ప్రజాజ్యోతి):** 2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలు, దేశాభివృద్ధికి కీలకమని, జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తహశీల్దార్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, ఎం ఈ ఓ విజయ్ కుమార్ పేర్కొన్నారు. జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. జనాభా గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్) మరియు గృహాల గణన నిర్వహించబడుతుందని తెలిపారు.అదేవిధంగా మండలంలోని రెవెన్యూ గ్రామాలను, గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు పలు సూచనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో యం పి ఓ , మండల సర్వేయర్ , మండల సహాయ గణాంక అధికారి,పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## కాంపౌండ్ వాల్ నిర్మాణంపై గ్రామస్తుల అభ్యంతరం



**ఎల్కతుర్తి మార్చ్ 13 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ కు నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడితే పక్కనే ఉన్న ఇండ్లకు మరియు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఉన్న రాకపోక మార్గం మూసుకుపోయి ప్రజలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామ ప్రజలు మరియు వార్డు సభ్యులు కలిసి శుక్రవారం ఎల్కతుర్తి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రసాద్ రావు కు వినతి పత్రం సమర్పించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి సరైన హద్దులు నిర్ణయించి గ్రామ ప్రజలు తమ ఇండ్లకు మరియు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు సరైన మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొలుగూరు రమేష్ బాబు, దామెర తరుణ్, చంద్రగిరి కుమారస్వామి, చంద్రగిరి ప్రశాంత్, గాజుల హరీష్, బండి రాజ్ కుమార్, చిప్ప రామచందర్, గొల్ల రాకేష్, చంద్రగిరి అఖిల్, రాజయ్య, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 న తుడుందెబ్బ ములుగు జిల్లా కమిటీ ఎన్నిక ను విజయ వంతం చేయండి

- రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి



**ఏటూర్ నాగారం మార్చి 13 ప్రజా జ్యోతి** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు నూతన జిల్లా కమిటీలు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణలో భాగంగా ములుగు జిల్లా ఏటూరు నాగారం లో నూతన జిల్లా కమిటీని నిర్మాణం చేయనున్నట్లు ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కొప్పుల రవి ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్ లు తెలిపారు.ఈ సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా కమిటీతో పాటు ఆదివాసి విద్యార్థి సంఘం, ఆదివాసి మహిళా సంఘం కమిటీలను కూడ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కమిటీ నాయకులు ముఖ్యులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సమావేశం కు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి.అరుణ్ కుమార్, జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్ ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు పొడేం బాబు, కార్యదర్శి చందా రఘుపతి రాష్ట్ర కార్యదర్శి కోరగట్ల లక్ష్మణరావు లు హాజరు అవుతారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేసిన ఎమ్మెల్యే

**కాజీపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధి లోని తరాలపల్లి గ్రామానికి చెందిన సింగారపు అరుణ – నాగరాజు దంపతులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన ₹5 లక్షల ఆర్థిక సహాయంతో తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఆ నివాసానికి శుక్రవారం రోజున కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గొని గృహ ప్రవేశం చేసి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు.అనంతరం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన సింగారపు అరుణ – నాగరాజు గారికి నూతన వస్త్రాలు పెట్టి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు తమ గృహ ప్రవేశానికి విచ్చేసిన



ఎమ్మెల్యే నాగరాజు గారిని శాలువాతో సత్కరించిఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ "ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారం



లోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు..ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే నాగరాజు గారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎం.డి బషీర్,మాజి సర్పంచ్ యాదవ్ రెడ్డి, ఇంద్రమా కమిటీ మెంబెర్ కృష్ణంరరాజు,మండలనాయకులు నర్మెట్ట వెంకటరమణ గౌడ్, సదానందం, శ్రీనివాస్ రెడ్డి, నీలం రజినీ, గుర్రం జ్యోతి బస్కే ప్రణయ్, కృష్ణ తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సమయంలో పోలీసులపై దాడి

- ఇద్దరిపై కేసు నమోదు
- రిమాండ్ కు తరలింపు

**ధర్మసాగర్, మార్చి13 (ప్రజాజ్యోతి)** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులపై ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల వివరాల ప్రకారం, ధర్మసాగర్ ఎస్సై దిలీప్ తో పాటు సిబ్బంది గురువారం రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న బైక్‌ను ఆపి తనిఖీ చేయగా, వాహనం నడుపుతున్న వ్యక్తి మద్యం సేవించినట్లు గుర్తించారు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో అతనికి 138 మిల్లీగ్రామ్ ఆల్కహాల్ ఉన్నట్లు తేలింది.దీంతో పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించగా, బైక్ పై ఉన్న ఇద్దరూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం పోలీసులపై దాడి చేసి విధి నిర్వహణకు ఆటంకం కలిగించారని కానిస్టేబుల్ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై ధర్మసాగర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు నిందితులకి 14 రోజుల రిమాండ్ విధించి, జైలుకి తరలించారు.

## పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత

- గ్రామంలో సైడ్ కాలువల పూడికతీత పనులు

**ఏటూర్ నాగారం మార్చి 13 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో తీగలవాయి గ్రామంలో శుక్రవారం వారం సైడ్ కాలువలు పూడికతో నిండిపోయిన సైడ్ కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టారు.



11వ వార్డు సభ్యులు శాంత–నరసింహారావు ఆధ్వర్యంలో ఈ పనులు నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు, గంపల శివకుమార్, పడిదల హనుమంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కాలువల పూడికతీత పనులను చేపట్టినట్లు వారు తెలిపారు. కాలువలను పూర్తిగా శుభ్రం చేయడంతో నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని తెలిపారు. కాలువల శుభ్రపరిచే పనులు అద్భుతంగా నిర్వహించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు, గంపల శివకుమార్, పడిదల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క

- బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన మంత్రి
- అధైర్య పడవద్దని భరోసా
- కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**ఏటూర్ నాగారం మార్చి 13 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో జరిగిన విషాద ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను రాష్ట్ర పంచాయతీ రాజ్. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క పరామర్శించారు. బాధిత కుటుంబాలను స్వయంగా కలుసుకొని వారి దుఃఖంలో భాగస్వామ్యం అయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ అధైర్య పడవద్దని సూచించారు. ఈ కష్ట సమయంలో ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇన్చార్జి ఇర్స వడ్ల వెంకన్న. జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్. నాయకులు చిటమట రఘు. ఉమ్మగానీ రమేష్.గంపల శివ. పడిదల హనుమంతు. వావిలాల నరసింహారావు. వావిలాల చిన్న ఎల్లయ్య. తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి



**కొడకండ్ల, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** పరిసర పరిశుభ్రతకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని రామవరం గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతికుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలో డ్రై డే నిర్వహించారు. గ్రామంలో వాడవాడా తిరుగుతూ శానిటేషన్ సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాంత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు వ్యర్థ పదార్థాలను చెత్త సేకరణ వాహనంలోనే వేయాలని సూచించారు. గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కర్ణ కంటి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి ఎం సాంబయ్య, వైద్య సిబ్బంది మానస, జ్యోతి, అంగన్వాడి, టీచర్లు, ఆశా వర్కర్లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# పశుసంపద పెంపుకు రైతులు ముందుకు రావాలి

- ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలలో అందరూ భాగస్వాములు అవ్వాలి.
- పంతిని గ్రామంలో పశువులకు ఉచిత ఎఫ్ ఎం డి టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు.



**వర్ధన్నపేట / ఐనవోలు మార్చి13, ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం, పంతిని గ్రామంలోని పశువుల వైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం నిర్వహిస్తున్న ఉచిత ఎఫ్ ఎం డి టీకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,రాష్ట్రంలో పశు సంపదను పెంచడం, పశువులను వ్యాధుల నుండి రక్షించడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎఫ్ ఎం డి టీకాలను ఉచితంగా వేస్తున్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. పాడి పంట వ్యవసాయానికి అనుబంధంగా ఆవులు, బర్రెల పెంపకం చాలా కాలంగా కొనసాగుతోందని, రైతులు పాడి సంపదను పెంచి పాల ఉత్పత్తిని అధికం చేయాలని కోరారు. నా సతీమణికి పశువులపై ఎంతో మక్కువ ఉందని, తాను ఎమ్మెల్యే అయ్యే ముందు సుమారు 50కు పైగా బర్రెలు, ఆవులతో ఒక ఫామ్ నిర్వహించామని తెలిపారు. పిల్లలు కల్తీ పాలకు దూరంగా ఉండి మంచి పాలు అందించాలనే ఉద్దేశంతో పశువుల పెంపకం చేపట్టామని చెప్పారు. అయితే ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో తగినంత సమయం కేటాయించలేక ఆ ఫామ్‌ను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. త్వరలోనే డాక్టర్ల మరియు నిపుణుల సలహాలతో మళ్లీ ఫామ్ ఏర్పాటు చేసి పిల్లలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పాలు అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండే విధంగా ఆవులు, బర్రెల కొనుగోలుకు ప్రభుత్వం సహకరిస్తోందని ఎమ్మెల్యే నాగరాజు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి సంపదను పెంపొందించడంలో రైతులు భాగస్వాములు కావాలని సూచించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం గ్రామ నాయకులు గ్రామ పంచాయతీ, పశువుల వైద్యశాల కు కాంపౌండ్ హాల్, మరియు మహిళా భవన నిర్మాణం కోసం కృషి చేయాలని కోరాగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి వాటిని పరిశీలించి మంజూరూ చేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీ రామ్ భూపాల్, నర్సింహులగూడెం గ్రామ సర్పంచ్ పోలేపల్లి శివ శంకర్ రెడ్డి, ఐనవోలు ఆలయ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేష్‌గౌడ్, గ్రామ కాంటెస్ట్ సర్పంచ్ బండి మహేందర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారీ రాధాకృష్ణ, పశుసంవర్ధక శాఖ అధికారులు మండల, గ్రామ నాయకులు మరియు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల ఖర్చులు తగ్గించేందుకు సబ్సిడీతో వ్యవసాయ యంత్రాల అందజేత

- వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలకు చెందిన 27 మంది రైతులకు రోటవెటర్స్, బేలర్స్, స్ప్రేయర్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు.



**వర్ధన్నపేట మార్చి 13, ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, పర్వతగిరి, వరంగల్ మండలాలకు చెందిన 27 మంది లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీపై రోటవెటర్స్, బేలర్స్, స్ప్రేయర్స్ వంటి వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ యంత్రీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. రైతులపై పెరుగుతున్న ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలను అందజేస్తోందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యాంత్రిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, సన్నాలకు బోనస్, రైతు భరోసా, ఉచిత విద్యుత్, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక, యాంత్రిక మార్పులు జరుగుతున్న నేపథ్యంలో రైతులు కూడా ఆధునిక పద్ధతులను అనుసరించాలని సూచించారు.రైతులు వరి పంటతో పాటు ఇతర వాణిజ్య పంటలపై కూడా దృష్టి పెట్టాలని, అలాగే పాడి, పౌల్ట్రీ వంటి అనుబంధ రంగాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వర్ధన్నపేట, పర్వతగిరి, వరంగల్ మండలాలు వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు కావున సబ్సిడీ యంత్రాల కేటాయింపులో ఈ రెండు మండలాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారులను కోరారు. డ్రోన్ స్ప్రేయర్లను వ్యక్తులకు కాకుండా రైతు సంఘాలు లేదా మహిళా సంఘాలకు గ్రామానికి ఒకటి చొప్పున కేటాయించాలని సూచించారు.ప్రభుత్వాలు రైతుల కోసం ఎంత చేసినా తక్కువేనని, రైతులు పండించిన పంటకు సరైన ధర రావాలని, వ్యవసాయం లాభసాటిగా మారేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఏడీఏవో, ఏవోలు, మున్సిపాలిటీ ఛైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ ఛైర్మన్ నేతావత్ శీభారాణి – రాజేందర్, సర్పంచులు బేతి సాంబయ్య, పింగిలి నాగమణి, రజాక్ పటాన్ , ఐనవోలు ఆలయ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, డైరెక్టర్స్, కౌన్సిలర్లు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి లబ్ధిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండలంలో పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**నెక్కొండ, (ప్రజా జ్యోతి):** నేటి నుండి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు నెక్కొండ మండలంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఏడాది మండల వ్యాప్తంగా మొత్తం 487 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, పరీక్షల నిర్వహణ కోసం ఫాదర్ కొలంబో మెమోరియల్ హై స్కూల్ స్కూల్ లో 280 మంది, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో 207 మంది విద్యార్థులకు రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు సజావుగా సాగేందుకు మొత్తం 27 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) బి రవి కుమార్ తెలియజేశారు. పరీక్షా సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు మొత్తం 3 గంటల పాటు ఉంటుందని, విద్యార్థులు తప్పనిసరిగా తమ వెంట హాల్ టికెట్లు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి 30 నిమిషాల ముందే చేరుకోవాలని, అనివార్య కారణాల వల్ల ఆలస్యమైతే గరిష్టంగా 5 నిమిషాల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అధికారులు పేర్కొన్నారు.



## కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై పర్వతగిరి పీహెచ్‌సీ నిర్లక్ష్యం..

- అవగాహన కార్యక్రమాలు లేవు.. ఆపరేషన్లు కూడా జరగడం లేదు..




**పర్వతగిరి, మార్చి 13 (ప్రజాజ్యోతి)**కేంద్రంలోని పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలుపై తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంవత్సరాలుగా ప్రజలకు కుటుంబ నియంత్రణపై సరైన అవగాహన కల్పించడంలోనూ, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించడంలోనూ అధికారులు చొరవ చూపడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం జనాభా నియంత్రణకు ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ నియంత్రణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆరోగ్య శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, పర్వతగిరి పీహెచ్‌సీ పరిధిలో ఆ కార్యక్రమాలు సరిగా అమలు కావడం లేదని స్థానికులు అంటున్నారు. సాధారణంగా ప్రతి గ్రామంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించి, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయించేందుకు ప్రోత్సహించాల్సి ఉంటుంది. అయితే పర్వతగిరి మండలంలో ఆ వ్యవస్థ సరిగా పనిచేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకునే మహిళలను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ఆపరేషన్లు చేయించే ప్రక్రియ కూడా చాలా తక్కువగా జరుగుతోందని సమాచారం. కొంతమంది మహిళలు ఆసక్తి చూపించినప్పటికీ సరైన మార్గదర్శకం లేకపోవడం, అవసరమైన ఏర్పాట్లు లేకపోవడంతో ఆపరేషన్లు చేయించుకోవడం కష్టమవుతోందని గ్రామీణ మహిళలు చెబుతున్నారు. అదేవిధంగా కుటుంబ నియంత్రణకు సంబంధించిన కాపర్ టీలు, కండోములు, గర్భనిరోధక మాత్రలు వంటి సేవలు కూడా ప్రజలకు సరైన స్థాయిలో అందడం లేదని ఆరోపణలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సిబ్బంది తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు కుటుంబ నియంత్రణ అవసరాన్ని వివరించాల్సి ఉన్నప్పటికీ అలాంటి చర్యలు కనిపించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం కుటుంబ నియంత్రణ లక్ష్యాలను నిర్ణయించి వాటిని సాధించాలని సూచిస్తున్నప్పటికీ పర్వతగిరి పీహెచ్‌సీ పరిధిలో ఆ లక్ష్యాలు ఎంతవరకు అమలు అవుతున్నాయన్న దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని ఆరోగ్య రంగానికి చెందిన కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి పర్వతగిరి పీహెచ్‌సీ పరిధిలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలును సమీక్షించి, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహించి కుటుంబ నియంత్రణ సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యుత్ చౌర్యం కి పాల్పడుతున్న బడ్డీ కొట్టు వ్యాపారులు

**ఏటూర్ నాగారం మార్చి 13 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ట్రాన్స్ఫారం సమీపంలో నిబంధనలకు విరుద్ధం విద్యుత్ చౌర్యం కి పాల్పడుతున్న బడ్డీ కొట్టు వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.మండలంలోని ప్రధాన రహదారుల వెంట బడ్డీ కొట్లు ఏర్పాటు చేసిన కొంతమంది నిర్వాహకులు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ మీటర్లు లేకుండా నేరుగా విద్యుత్ లైన్ల నుండి కరెంట్ తీసుకుంటూ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు సమాచారం.విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం, ట్రాన్స్ ఫార్మర్లు, హైటెన్షన్ లైన్ల సమీపంలో వ్యాపారాలు లేదా నిర్మాణాలు ఏర్పాటు చేయడానికి భద్రతా దూరం తప్పనిసరిగా పాటించాలి. విద్యుత్ లైన్లకు కనీసం సుమారు 1.2 మీటర్ల హారిజాంటల్ దూరం. 2.5 నుండి 3.7 మీటర్ల వర్టికల్ క్లియరెన్స్ ఉండాలని భద్రతా నిబంధనలు పేర్కొంటున్నాయి. అదేవిధంగా ట్రాన్స్ ఫార్మర్ ఉన్న ప్రదేశానికి సమీపం గా ఇతర నిర్మాణాలు ఉంటే కనీసం సుమారు 6 మీటర్ల ఖాళీ దూరం ఉండాలి, అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ సర్వీస్ వాహనాలు వెళ్లేందుకు ఇది అవసరం అని విద్యుత్ భద్రతా మార్గదర్శకాలు చెబుతున్నాయి.అయితే రోడ్డు పక్కన ఏర్పాటైన కొన్ని బడ్డీ కొట్లు ఈ నిబంధనలను పట్టించుకోకుండా ట్రాన్స్ఫార్మర్ పరిధిలోనే ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కొందరు నిర్వాహకులు మీటర్ లేకుండా విద్యుత్ తీసుకోవడం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం జరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.విద్యుత్ చౌర్యం ఎలక్ట్రిసిటీ యాక్ట్–2003 ప్రకారం శిక్షార్హమైన నేరం. దీనిపై విద్యుత్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమ కనెక్షన్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వ్యవసాయంతో పశుపోషణ కుడా రైతులు ఆర్థిక అభివృద్ధి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



పాలకుర్తి మార్చి 13/ ప్రజా జ్యోతి / తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు వైద్య, పశువర్ధక శాఖ జిల్లా ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము ను శుక్రవారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. అనంత రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పశుసంవర్ధక రంగం రైతులకు ముఖ్యమైన ఆదాయ వనరుగా మారిందని తెలిపారు. వ్యవసాయంతో పాటు పశుపోషణను కూడా అభివృద్ధి చేసుకుంటే రైతులు ఆర్థికంగా బలపడతారని తెలిపారు. పశువుల ఆరోగ్యం కాపాడటం చాలా ముఖ్య మని, గాలి కుంటా వంటి అంటువ్యాధులు సోకితే పశువులకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. పశుపోషణకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తగా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. పశువులలో గాలి కుంటా వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి పశువైద్య శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని, ప్రతి గ్రామంలో పశువులకు టీకాలు వేయడానికి వైద్య బృందాల ను పంపుతున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు తప్పని సరిగా టీకాలు వేయించు కోవాలని కోరారు. పశువుల ఆరోగ్యం బాగుంటేనే పాలు, పాల ఉత్పత్తులు పెరుగు తాయని, రైతులకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు.పశుసంవర్ధక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ప్రభుత్వ కార్య క్రమాలకు సహకరించి పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కోటగుళ్లను సందర్శించిన ఇంగ్లండ్ దేశస్థుడు



గణపురం ప్రజాజ్యోతి మర్చి 13 గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను శుక్రవారం ఇంగ్లండ్ దేశానికి చెందిన క్రిష్టోఫర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు నాగరాజు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను శిల్పకళా ప్రాముఖ్యతను రామప్ప గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు, వారి వెంట పురావస్తు శాఖ సిబ్బంది ఉన్నారు.

## కోటగుళ్లలో గణపురం నూతన ఎస్ఐ అశోక్ పూజలు



గణపురం ప్రజాజ్యోతి మర్చి 13 ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఇటీవల గణపురం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బొరగల అశోక్ శుక్రవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



# కమలాపూర్ లో ... గంజాయి విజృంభణ

నేటి భారతదేశం వివిధ రంగాల్లో దూసుకుపోతుందని పలువురు విశ్లేషిస్తుంటే.. గ్రామాల్లో డ్రగ్స్, గంజాయి యువతకు అలవాటై వారి ఆరోగ్యంతో పాటు కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయి. గంజాయి మత్తు జీవితాన్ని నాశనం చేస్తుందని తెలియక యువత బానిసై.. తల్లిదండ్రులపై, డబ్బులు ఇవ్వని వారిపై విచక్షణా రహితంగా దాడులు చేస్తున్నారు కొందరు ప్రబుద్ధులు. గ్రామాల్లోకి విచ్చలవిడిగా గంజాయి చొరబడి అమ్మకాలు జరుగుతుంటే గ్రామ యువత గంజాయి కొనుగోలు చేసి సేవిస్తుంటే తమ పరువు ఎక్కడ పోతుందోనని తల్లిదండ్రులు విషయం తెలిసిన బయటికి పొక్కనివ్వడం లేదు. యువతను సన్మార్గంలో నడిపించాల్సిన ఇటు తల్లిదండ్రులు అటు అధికారులు విఫలమవుతున్న ఘటనలు హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది.

- బహిర్గతంగా సేవిస్తున్న ఇతర రాష్ట్రాల వలసదారులు..!
- గంజాయి తాగి బీభత్సం సృష్టిస్తున్న వ్యక్తులు..
- ఆకర్షితులవుతున్న యువత.. మత్తుకు బానిసవుతున్న వైనం..!
- పర్యవేక్షించాల్సిన అధికారులు విఫలం..!

### ››› ఎంపీ,యూపీ,బీహార్ నుండి కమలాపూర్ కు గంజాయి రవాణా

పొట్ట చేత పట్టుకొని అన్నమో రామచంద్రా అంటూ.. ఐదు సంవత్సరముల క్రితం కొంతమంది ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, బీహార్ రాష్ట్రాల నుంచి హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి వలస వచ్చారు. మొదటగా కొంత మంది కూలీలు ఇక్కడ ఉన్నటువంటి తాపీ పనులకు రావడంతో ప్రజలు దళిత బంధు పథకం కారణంగా ఊళ్ళలో డబ్బులు ఉండడంతో వీరికి గిరాకీ పెరిగింది. దీంతో ఒకరోజు జంటకు (మేస్త్రి కూలి) 1500 రూపాయలు డిమాండ్ ఉండడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వలస కూలీల పరిస్థితులు మారాయి. అయితే ఇక్కడే ఉంది ట్విస్ట్.. ఇతర రాష్ట్రాల్లో క్రైమ్ ఇన్వాల్వ్మెంట్ అయ్యి.. గ్రామాల నుండి వెలివేసిన కొంత మంది కమలాపూర్ కు చేరారు. పొట్టకూటికోసం వచ్చామని ఇక్కడ ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతంలో ఉంటూ.. ఆ రాష్ట్ర పోలీసులకు దొరకకుండా ఇక్కడ తల దాచుకున్నారు. ఈమధ్య కాలంలో పెద్ద ఎత్తున ఉప్పల్, జమ్మికుంట రైల్వే స్టేషన్లో నుండి కేజీల కొద్ది గంజాయి సప్లై కావడంతో నేరుగా వారి ఊరు గ్రామాల్లో ఉన్నటువంటి గంజాయిని తీసుకువచ్చి ఇక్కడ యువతకు విద్యార్థులకు అంటిస్తున్నారు. గంజాయి మత్తులో రోజు బిహారి,ఉత్తర ప్రదేశ్,మధ్యప్రదేశ్ వలసదారులు నిత్యం గొడవలు పెట్టుకుని రక్తాలు వచ్చేలా.. చేతులు కాళ్లు విరిగేలా ఒకరిపై ఒకరు కర్రలతో,పనిముట్లతో దాడులు చేసుకుంటూ సబ్ స్టేషన్ ఏరియాలో బిహారి తరహా పరిస్థితులకు కమలాపూర్ పల్లెను తీసుకువచ్చారు. వారు ప్రవర్తిస్తున్న తీరును చూసి కమలాపూర్ ప్రజలు అటువైపు వెళ్లాలంటే జంకుతున్నారు. ప్రజలు తీవ్ర స్థాయిలో భయభ్రాంతులకు గురై రాత్రి సమయాల్లో ఏదైనా జరగరానిది జరిగితే పరిస్థితి ఏంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

### ››› గంజాయిని అరికట్టక పోతే భారీ నష్టం..!

యువత గంజాయికి అలవాటై జీవితాలను నాశనం చేసుకుంటూ.. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు. గంజాయి తాగి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. గంజాయి మత్తులో ఇతర నేరాలకు పాల్పడి కేసులపాలై జీవితాలను ఆగం చేసుకుంటున్నారు. నియంత్రించాల్సిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

### ››› నియంత్రించాల్సిన పోలీసుల జోక్యం శూన్యం..!

బీహార్, చత్తీస్గడ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుండి పని కోసం వలస కార్మికులు రాగా వారితో పాటు గంజాయి విపరీతంగా రవాణా జరుగుతుందని పలువురు చర్చిస్తున్నారు. అయితే రాత్రి సమయాల్లో గంజాయి సేవించి గొడవలు పెట్టుకుని చేతులు కాళ్లు విరిగిన ఉదయం వరకు అసలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చుకోకపోవడం పట్ల పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. అయితే ఫిర్యాదులు ఇచ్చుకుంటే గంజాయి తాగిన విషయం ఎక్కడ బయటకి వస్తుందోనని లోలోపల దెబ్బలు తగిలిన ఫిర్యాదులు ఇవ్వడం లేదని తెలుస్తుంది. కాళ్లు తలలు పలికిన ఆసుపత్రికి వెళ్తున్నారే తప్ప జరిగిన విషయాన్ని పోలీసులకు తెలపడం లేదు. పోలీసులకు విషయం తెలిసిన ఎక్కడ కూడా తనిఖీలు చేయడం లేదని ఒక్కసారి వలస కార్మికులు ఇండ్లలో తనిఖీ చేస్తే పెద్ద ఎత్తున గంజాయి దొరికే అవకాశం ఉందని తెలుస్తుంది. అలాగే ఇతర రాష్ట్రాల నుండి రైస్ మిల్లుల వద్దకు పని కోసం వచ్చిన వలస కార్మికుల వద్ద కూడా భారీ స్థాయిలో గంజాయి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.



### ››› గంజాయికి ఉప్పల్, జమ్మికుంట రైల్వే స్టేషన్ అడ్డాలు..

పెద్ద ఎత్తున గంజాయి రవాణా కావడానికి ఇటు ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి వరంగల్ జిల్లా లకు ప్రధాన కేంద్రంగా ఈ రెండు రైల్వే స్టేషన్లు పని చేస్తున్నాయని బహిర్గతంగానే తెలుస్తుంది. అయితే ఈ స్టేషన్లో తనిఖీలు పెద్ద ఎత్తున లేకపోవడంతో పెద్ద ఎత్తున గంజాయి చేతులు మారి కరీంనగర్ జమ్మికుంట వరంగల్ హనుమకొండ పరకాల భూపాలపల్లి వరకు ఈ గంజాయి రవాణా జరుగుతుందని దీనికి లోకల్ వ్యక్తులే మధ్యదారితనం చేసి సరఫరా చేస్తున్నట్లు పలువురు తెలుపుతున్నారు. గంజాయి సేవించి జీవితాలను నాశనం చేసుకోవడమే తప్ప మరేమీ లేదని తెలిసిలోపే వారి జీవితాలు అంధకారంలోకి వెళ్ళిపోతున్న ఘటనలు పునరావృతమై పూర్తిగా గ్రామం గంజాయి మత్తులో ఉండిపోయే పరిస్థితులు ఎదురవుతున్నాయని ఇలాంటి పరిస్థితులు ఇంకొద్ది రోజులు ఉంటే తెలంగాణ గంజాయి వనమైపోతుందని ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇకనైనా అధికారులు స్పందించి తనిఖీలు కఠిన చర్యలు చేపట్టి గంజాయి మహమ్మారిని రూపుమాపాలని కోరుకుంటున్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాటు పూర్తి

- విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి
- ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- ఎంఈఓ జివివి సత్య నారాయణ వెల్లడి



**వెంకటాపురం,మార్చి 13 (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం పదవ తరగతి పరీక్షలు శనివారం(మార్చి14 నుండి,ఏప్రిల్ 16 వరకు)ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరిగే పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు చేశామని మండల విద్యాశాఖ అధికారి జివివి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వెంకటాపురంలో మొత్తం 326 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని విద్యార్థులకు రెండు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జడ్పీ హెచ్ఎస్ వెంకటాపురం సెంటర్లో 146 మంది,ఏహెచ్ఎస్ చిరుతపల్లి–1 సెంటర్లో 180 మంది విద్యార్థులను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.విద్యార్థులకు అవసరమైన డ్యూయల్ డస్కులు,మంచినీరు,టాయిలెట్స్,ఫ్యాన్లు,లైట్లు వంటి సదుపాయాలు కల్పించామని అన్నారు.పరీక్షా కేంద్రాల్లోకి అధికారులు,ఇన్విజిలేటర్లు,సిబ్బంది ఎవరికీ సెల్ఫోన్ అనుమతి లేదని తెలిపారు.అదేవిధంగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా ఇంటర్నెట్లో డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ కలిగి ఉన్న అనుమతి ఉంటుందని,ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకూడదని అన్నారు.పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాల వద్ద నుండి 100 మీటర్ల పరిధి వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని,పరీక్ష కేంద్రాల్లో హెల్త్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.వెంకటాపురం సెంటర్ కు చీఫ్ సూపర్డెంట్ గా ఎస్ ఆనంద రావు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా రోజా రాణి,చిరుతపల్లి సెంటర్ కు చీఫ్ సూపర్డెంట్ గా ఎల్ వేణుగోపాల్,డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా స్వరూప్ సింగ్ ను నియమించామని,విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని,తెలియపరిచారు.

## మహిళల ప్రత్యేక క్యాన్సర్ అవగాహన సదస్సు




**వరంగల్ సిటీ, మార్చి 13(ప్రజాజ్యోతి):**"వి కేర్ సొసైటీ ఫర్ సోషల్ సర్వీసెస్" స్వచ్ఛంద సంస్థ మరియు ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారు సంయుక్తంగా మహిళల కొరకు ప్రత్యేక క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం నగరంలోని కొత్తవాడ 80ఫీట్ రోడ్ గాయత్రి కాలనిలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. హరి రమాదేవి ఆధ్వర్యంలో, వారి ఆసుపత్రిలో క్యాన్సర్ అవగాహన శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలను ఉద్దేశించి డా.హరి రమాదేవి మాట్లాడుతూ జీవన శైలిలో మార్పుల వల్ల కాని, ఆహారపు అలవాట్లల్లో మార్పులవల్ల కాని మహిళలల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయానికి సంబంధించిన క్యాన్సర్ లాంటివి నేటి రోజుల్లో ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. ప్రాథమిక దశలోనే వీటిని గుర్తించడం వల్ల మేలైన చికిత్సనందించి రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఎంతో ఉంటుందని అన్నారు. ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించకుండా అడ్వాన్సుడ్ స్టేజిలో ఈ వ్యాధి బయటపడడం ఈ మధ్య తరచుగా చూస్తున్నామని అన్నారు. అందువల్ల ఇలాంటి ప్రత్యేక క్యాన్సర్ అవగాహన శిబిరాల్లో మహిళలు స్క్రీనింగ్ చేయించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. సుమారు పది వేల రూపాయల విలువైన క్యాన్సర్ వైద్య పరీక్షలను ఉచితంగా అందించడానికి ముందుకొచ్చి సహకరిస్తున్న ఆరేపెల్లి లోని ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రి యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలియ జేశారు.ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రి తరపున హాజరైన డా. తేజస్విని, డా.హరిచందన మాట్లాడుతూ.. మహిళలకు తరచుగా వచ్చే క్యాన్సర్ వ్యాధుల లక్షణాలు, వాటిని ప్రారంభ దశలోనే గుర్తించే విధానాల గురించి మహిళలకు వివరించారు. ఈ అవగాహన శిబిరంలో పాల్గొన్న మహిళలకు అక్కడికక్కడే పాప్ స్మీర్ పరీక్ష నిర్వహించడంతో పాటు తదుపరి అవసరమైన అన్ని రకాల పరీక్షలు ప్రతిమా హాస్పిటల్ నందు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికాస తరంగిణి బాధ్యుడ రాజేంద్రప్రసాద్ డా. హరి రమాదేవి ని, ప్రతిమ ఆసుపత్రి వైద్యులను శాలువాతో సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వి కేర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు హరి రమేష్ బాబు, ఉపాధ్యక్షురాలు డా.భాగ్యలక్ష్మి, సభ్యులు గుళ్ళపల్లి సంధ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, మార్చి 13(ప్రజాజ్యోతి):**భారతీయ జనతా పార్టీ – పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఖిలా వరంగల్ మండల కార్యశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని సూచించారు. బూత్ కమిటీలను సమర్థవంతంగా ఏర్పాటు చేసి ప్రజల మధ్యకు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించాలంటే బూత్ స్థాయి నుంచే బలమైన వ్యవస్థ అవసరమని, ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ కందిమల్ల మహేష్, మండల అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్, కో కన్వీనర్ గోల రాజ్ కుమార్, చంద్రమోహన్ మరియు సీనియర్ నాయకులు బైరి మురళీకృష్ణ, అంకాల జనార్ధన్, కుచన క్రాంతి, గోకే వెంకటేష్, బక్కి రంజిత్, శ్రీరామోజీ మోహన చారి, బిల్లా కిషోర్, మరియు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశానికి అత్యున్నత సేవలు అందించి పదవీ విరమణ పొందిన మిలిటరీ జవాన్ ను ఘనంగా సన్మానం చేసిన గ్రామస్తులు



**రాయపర్తి మార్చి 13 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో శుక్రవారం దేశ సేవ చేసి పదవి విరమణ చేసి గ్రామానికి విచ్చేసిన గజవెల్లి నరసింహారాములు మిలిటర్ ని సర్పంచ్,ఉపసర్పంచ్,పంచాయతీ కార్యదర్శి,వార్డ్ మెంబెర్స్ సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొనడం జరిగింది.

## పార్టీ కార్యకర్తల కుటుంబనికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చ్ 13 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోశుక్ర వారం బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి అమ్మమ్మ అయిన గుండాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్ను సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఈదులకాంటి సంపత్ రెడ్డి, లేతకుల యకూబ్ రెడ్డి స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దల యాకయ్య ను పరామర్శించిన శ్రీనివాసరెడ్డి



**రాయపర్తి మార్చి 13 ప్రజా జ్యోతి**పార్టీ కార్యకర్త కుటుంబనికి అండగా ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డివరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోవార్డ్ నెంబర్ గద్దల యాకయ్య కుమారుడు గద్దల శోభన్ ఇటీవల ప్రమాదంలో గాయపడి, హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, శుక్రవారం వారిని పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం' సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారూ.

## నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం ఏంఈఓ చరణ్ సింగ్
- మండల వ్యాప్తంగా పరీక్షలు రాయనున్న 271 మంది విద్యార్థులు



**ఖానాపురం / మార్చి13 (ప్రజాజ్యోతి):** నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఖానాపురం మండలం లోని 11 పాఠశాలలకు చెందిన 271 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం.చరణ్ సింగ్ తెలిపారు. అశోక్ నగర్ కేజీబీవీ& జడ్.పి.హెచ్.ఎస్, దబీర్ పేట జడ్.పి.హెచ్.ఎస్ లోని 50 మంది విద్యార్థుకు నర్సంపేట లోని పలు పాఠశాలలు, మిగతా 221 మంది విద్యార్థులకు బుధరావుపేట మోడల్ హైస్కూల్లో పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 11 మంది ఇన్విజిలేటర్లు,1 సి.ఎస్,1 డి.వో లు బుధరావుపేట మోడల్ హై స్కూల్ పరీక్షా కేంద్రం విధుల్లో పాల్గొననున్నట్లు వివరించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా,ఇంటర్ నెట్ లో డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లు కలిగి ఉన్నా అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు సంబంధిత అన్ని శాఖల సిబ్బంది సహకరించాలని ఎంఈఓ కోరారు.

## పదిలం.. పదవ తరగతి పరీక్షా కాలం!



**చెన్నారావుపేట మార్చి13 (ప్రజాజ్యోతి):** పదవ తరగతి వార్షిక పరీక్షల సమయం దగ్గరపడుతున్న వేళ, విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని వంగపహాడ్‌కు చెందిన సామాజిక కార్యకర్త, అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు రచయిత సిలువేరు మహేందర్ పరీక్షల పట్ల భయం వీడి, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు పాటించాల్సిన పలు కీలక సూచనలను చేశారు.పరీక్షల సమయంలో హడావుడి పడకుండా, నిర్ణీత సమయం కంటే ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. ఏడాది కాలం చదివిన చదువును ప్రశాంతంగా పరీక్ష పేపర్‌పై ఉంచాలనీ,చదువు పేరుతో అర్ధరాత్రి వరకు మేల్కొని, సెల్ ఫోన్లలో అనవసరమైన రీల్స్ చూస్తూ సమయాన్ని వృథా చేయకూడదు. ఇది ఏకాగ్రతను దెబ్బతీస్తుంది అని అన్నారు.పరీక్షల మధ్య వచ్చే సెలవుల్లో మిత్రులతో కలిసి పార్టీలు, షికార్లకు వెళ్తూ తల్లిదండ్రులను మోసం చేయవద్దు. ఆ సమయాన్ని తదుపరి పరీక్షల సన్నద్ధతకు కేటాయించాలనీ తెలిపారు.పరీక్షల్లో ఫెయిల్ అవుతామనే భయంతో ప్రాణాలు తీసుకోవడం వంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకోవద్దు. మీ వెనుక మీ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని, వారి ఆశలను గుర్తుంచుకోవాలని,మిత్రుల మోజులో పడి వేగంగా బైక్‌లు నడపడం, రోడ్లపై విన్యాసాలు చేయడం వంటి పనులు ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. పరీక్షల కాలం కేవలం విద్యార్థులకే కాదు, తల్లిదండ్రుల పర్యవేక్షణకు కూడా ఒక పరీక్షేనని ఆయన గుర్తుచేశారు. పిల్లల ప్రవర్తనను గమనిస్తూ, వారికి చదువుకోవడానికి అనువైన ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని పేర్కొన్నారు. "పదిలముగా పరీక్ష రాద్దాం.. బంగారు భవిష్యత్తును నిర్మించుకుందాం" అంటూ విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 13 (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి పైన గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలెక్టర్ శుక్రవారం మినీ కాన్ఫెరెన్స్ హల్ లో సమీక్షా నిర్వహించారు. జిల్లాలో మంజూరు అయిన ఇండ్లు ఇప్పటి వరకు ఏ ఏ దశ లో ఉన్నాయని, ఏఈ ల వారీగా కలెక్టర్ రివ్యూ చేసి వివరాలను అడిగి తెలుసుకొని ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ వారికి లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇప్పటివరకు జిల్లా లో రెండు విడతలుగా 5647 ఇల్లు మంజూరు కాగ 241ఇళ్లు నిర్మాణం పూర్తి అవ్వగా స్లాబ్ లెవల్ లో 2920, రూఫ్ లెవల్ లో 544, బెస్మెంట్ లో 1128 మార్క్ ఔట్ అయినప్పటికీ బెస్మెంట్ లెవల్ కి రాని ఇల్లు 450 ఉన్నాయని పీడీ హోసింగ్ తెలిపారు. ఈ సమావేశం లో పీడీ హోసింగ్ మాతృ నాయక్, డిఈ, ఎఈ లు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 13,** మండల కేంద్రంలోని చింతలపల్లి గ్రామస్తులు శుక్రవారం పోచమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు ఉగాది పండుగ పురస్కరించుకొని ముందస్తుగా గ్రామస్తులు కుటుంబ సభ్యులతో బోనం ఎత్తుకొని డప్పు సప్పుల నడుమ ఊరేగింపుకు వెళ్లి దేవాలయం లోని పోచమ్మకు మొక్కులు సమర్పించారు.

## ఆర్థిక సహాయం అందించిన శ్రీరాం రాజేష్



**వరంగల్ సిటీ, మార్చి 13(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 35వ డివిజన్ కు చెందిన గౌసియా అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ రాజేష్ కొండా దంపతుల ఆదేశానుసారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాం రాజేష్ మాట్లాడుతూ నాకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేశాను.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి మున్ముందు కూడా కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ నాయకులు పగడాల సతీష్, అక్షిత్ పటేల్, బండి నరేందర్, ప్రియదర్శిని, ముంతాజ్, శ్రీలత, లత, బలరామ్ లు పాల్గొన్నారు.

## విఆర్ కె పురం పంచాయతీలో మొక్కల పెంపకం

- **- ప్లాంటేషన్ పనులు ప్రారంభించిన సర్పంచ్ రమ్య**





**వెంకటాపురం,మార్చి 13 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం విఆర్కె పురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అవేర్నెస్ ప్లాంటేషన్ మొక్కలు పెంచుట కొరకు సర్పంచ్ రమ్య చేతుల మీదుగా పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..అవేర్నెస్ ప్లాంటేషన్ లో 6800 రకాల మొక్కలు పెంచడం జరుగుతుందని తెలిపారు.జూన్-జూలై నెలలో ఇక్కడ పెంచినటువంటి మొక్కలను విఆర్కెపురం గ్రామపంచాయతీ పరిధిలో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.రోడ్లకి ఇరువైపులా మొక్కలు నాటి చెట్లను పెంచడం వలన పచ్చదనం,ప్రకృతి స్వచ్ఛమైన గాలి వాతావరణం పల్లెల్లో పర్యావరణ సమతుల్యతను కాపాడడం కోసం మొక్కలను పెంచడం జరుగుతుందని దీనివలన వర్షపాతం కూడా పెరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూనెం రాజేశ్వరి,గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది వెంకటేష్, బ్రహ్మం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భోజ్య తండాలో దుర్గమ్మ గుడి నూతన కమిటీ ఎన్నిక



**తరిగొప్పుల మర్చి 13 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండల పరిధిలోని భోజ్య తండా గ్రామపంచాయతీలో ఈ రోజు దుర్గమ్మ గుడి నూతన కమిటీని గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ లావుడియా సుగుణ భీమా, ఉప సర్పంచ్ ఎం. కొంరు, మాజీ ఎంపీటీసీ బి. జుమ్లాల్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి కమిటీ చైర్మన్‌గా అజ్మీరా కిషన్ నాయక్, వైస్ చైర్మన్‌గా జాటోత్ రాజు నాయక్‌ను ఎంపిక చేశారు. కార్యదర్శిగా భూక్యా సుమన్, కోశాధికారిగా బానోతు అంజయ్య, సహాయ కార్యదర్శిగా భూక్యా కిషన్‌ను నియమించారు. గౌరవ అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ భూక్యా తిరుపతి నియమితులయ్యారు. సలహాదారులుగా జాటోత్ భీంసింగ్, భూక్యా జానూ నాయక్ ఉండగా, కమిటీ సభ్యులుగా బి. అంబ, బి. సాంబ, బి. బాలు, బి. చొక్ల, ఎం. రాజు, ఎం. గోపాల్, ఎం. సిద్దు, జె. దీప్ల, బి. సోమ్లా, ఎల్. శ్రీను, ఎల్. సంపతిని నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాలాల్ సేన రైతు సేన అధ్యక్షులు మూడవత్ రాజు, భోజ్య తండా గ్రామ సేవాలాల్ సేన అధ్యక్షులు జాటోత్ రాజేందర్ నాయక్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిజిటల్ కేబుల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కమటం వేణుగోపాల్



**వరంగల్ సిటీ, మార్చి13(ప్రజాజ్యోతి):** తెలంగాణ డిజిటల్ మీడియా కేబుల్ న్యూస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ప్రకటించడం జరిగింది. వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఏ1 టీవీ మీడియా ఛానల్ కమటం వేణుగోపాల్ ని రాష్ట్ర కమిటీ అధికారకంగా నియమించడం జరిగింది. మార్చి13 నుండి రెండు సంవత్సరాల కాలం పాటు వేణుగోపాల్ ఈ పదవిలో కొనసాగుతారని తెలంగాణ డిజిటల్ కేబుల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కమటం వేణుగోపాల్ కి శుభాకాంక్షలు తెలుపుతూ కేబుల్ ఛానల్ వ్యవస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకి అందవలసిన పథకాలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు.

## విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**వెంకటాపురం,మార్చి 13 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఉప్పెడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప్పేడు వీరాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ జేజరి మానస,ఉప సర్పంచ్ గడ్డం ప్రశాంత్ హాజరయ్యారు.పాఠశాల ఉపాధ్యాయులు కోరం సంతోష్ అధ్యక్షతన ఉపాధ్యాయులు,విద్యార్థుల ఉపన్యాసాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మానస మాట్లాడుతూ..విద్యార్థులకు క్రమశిక్షణ,నైతిక విలువలతోనే ఎదుగుదల సాధ్యమని,ఎలాంటి పరిస్థితుల్లోనైనా చదువు పట్ల అలసత్వం వద్దని శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.అనంతరం వార్డు మెంబర్ గడ్డం వివేక్ ఐదుగురు విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున నగదును సర్పంచ్,ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.వివేక్ సేవా గుణాన్ని పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిల్ప,వహీదా,హరిప్రసాద్,నాయకులు రామకృష్ణ,మల్లేష్,కనకదుర్గ,దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలి

- ప్రజలకు సురక్షిత తాగు నీరు అందించడంలో నిర్లక్ష్యం వహించకూడదు
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సురక్షిత తాగునీటి సరఫరా, నీటి వనరుల నిర్వహణపై ఎంపిడిఓలు, నీటి పారుదల, మిషన్ భగీరథ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గల అన్ని మండలాల వారీగా నీటి లభ్యతపై క్షుణ్ణంగా సమీక్షించి, వివరాలను అడిగి తెలుసుకొని, పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో తాగు నీటి వనరుల పరిస్థితిని అధికారులు నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పని చేయకుండా ఉన్న బోర్లు, నీటి సరఫరా పైప్ లైన్లు, చేతి పంపులను వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. నీటి నిల్వ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా నిరంతరం జరిగేలా చూడాలన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఎండాకాలంలో ఎక్కడా కూడా తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటి సమస్యలు ఎదురైతే వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదే విధంగా గ్రామాలు, పట్టణాల్లోని ప్రజలకు తాగునీటి సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1800ను కలెక్టరేట్ లో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీపీఓ వసంత, ఈఈ మిషన్ భగీరథ శ్రీకాంత్, ఈ ఈ మిషన్ భగీరథ సూర్య, నీటి పారుదల శాఖ ఎస్ఈ సీతారాం, ఈఈ రాజు, అన్ని మండలాల ఎంపీఓలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# రెస్పాన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం




**వరంగల్ కలెక్టరేట్ మార్చి 13 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, డీసీపీ అంకిత కుమార్ లతో పాటు ఎల్పిజి డీలర్లు మరియు ఆయిల్ రెప్రజెంటేటివ్ లు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి రెస్పాన్స్ మానిటరింగ్ కమిటీ లో జిల్లా ఎస్పీ లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు (బీసీ, ఎస్సీ, ఎస్టీ, డబ్ల్యూ & సీడీ) మరియు ఎల్పిజి డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ ప్రతినిధులు కమిటీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్పిజి పంపిణీ, నిల్వలు, భద్రతా ప్రమాణాలు మరియు వినియోగదారులకు అందుతున్న సేవలపై విస్తృతంగా చర్చించడమైనది. జిల్లాలో ఎటువంటి ఎల్పిజి గ్యాస్ కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీదని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్యాస్ కొరతను కృత్రిమంగా సృష్టించి బ్లాక్‌లో అమ్మకాలు నిర్వహించినట్లయితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 15 ఎల్పిజి ఏజెన్సీలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో డొమెస్టిక్ ఎల్పిజి కనెక్షన్లు (14.2 కేజీలు) 3,15,056, కమర్షియల్ కనెక్షన్లు (19 కేజీలు) 1,452 ఉన్నాయని వెల్లడించారు. అలాగే దీపం కనెక్షన్లు 61,913, ప్రధానమంత్రి ఉజ్వల యోజన (PMUY) కనెక్షన్లు 4,179 ఉన్నాయని తెలిపారు. ఎల్పీజీ కంపెనీల మార్గదర్శకాల ప్రకారం గృహ వినియోగ సిలిండర్ తదుపరి బుకింగ్‌కు నిర్దేశించిన కాలపరిమితి పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులుగా ఉందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ సరఫరా జరిగేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో గ్యాస్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు 18వేల వేతనం పెంచాలి

- ఎమ్మెల్యే వినతి పత్రం అందించిన యూనియన్ నేతలు



**పాలకుర్తి మర్చి 13/ ప్రజా జ్యోతి/** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ గత 50 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో అంగ న్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు 18 వేల రూపాయల వేతనం పెంచలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి కి అంగన్వాడీ కార్మికుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు అసెంబ్లీలో సీఎం దృష్టికి తీసుకెళ్లాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో అంగన్వాడీల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం సోమన్న మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలే అత్యధికలు ఉన్నారని, వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీల టీచర్స్ అండ్ హెల్పర్స్ కు 18 వేల రూపాయల వేతనం పెంచుతామని, పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదని, ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ ఈ పి-2020 చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి 2026 ఎడ్యుకేషన్ ఫాల్స్ ని సవరించాలన్నారు.రాష్ట్రంలో శ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలన్నారు. ప్రజలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండిపల్లి రామ తార, కొడకండ్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు పెంతల బిక్షం, కార్యదర్శి కొమ్ము మంగ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

- ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవల్ ఆఫీసర్ ను నియమించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**వరంగల్ కలెక్టరేట్ మార్చి 13 (ప్రజా జ్యోతి):** హైదరాబాదు నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఆర్డీవో ను ఆదేశించారు. తహసిల్దార్లు మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాటులకు తావునీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ విసిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవోలు సుమా, ఉమారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**రాయపర్తి మార్చి 13 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,బంధనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీను-సునీత దంపతుల కుమార్తె కర్ణ వేద ( చెవ్వులు కుట్టించడం )వేడుకలో శుక్రవారం ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. అలాగే రాయపర్తి మండలం పానిస్ తండా కు సర్పంచ్ భూక్య బుల్లా నాయక్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని,నూతన వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన.టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారి వెంట ఈ కార్యక్రమంలో.. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మరియు ప్రజా ప్రతినిధులు మండల ముఖ్య నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
- పరీక్ష కేంద్రాల వద్ద బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ 163 అమలు
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 (ప్రజా జ్యోతి )**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163 అమలు ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, తెలిపారు.నేటి నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎస్పి అన్నారు. జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం నిషేధమనీ పరీక్షలు ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు.విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయేందుకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు
- ఎంఈఓ వెన్నం శ్రీనివాస్

**రాయపర్తి మార్చ్ 13 ప్రజా జ్యోతి**నేటి నుండి ఏప్రిల్ 14 వరకు వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎం ఈఓ శ్రీనివాస్ తెలిపారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో 2 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని ఒకటి రాయపర్తి గురుకుల పాఠశాల కేంద్రం కాగా రెండవది రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పరీక్షా కేంద్రాలకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తి యందు 198 మంది విద్యార్థులకు పరీక్ష రాయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. రెండవ పరీక్షా కేంద్రాన్ని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేశామని ఈ పరీక్షా కేంద్రంలో 210 మంది విద్యార్థులు పరీక్ష రాయడం కోసం పూర్తి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సి ఎస్ గా సమ్మిరెడ్డి జి హెచ్ ఎం , డి ఓ గా ఉప్పలయ్య ఎస్ ఏ సోషల్ స్టడీస్ బాధ్యతలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అలాగే గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రంలో సీ ఎస్ గా వేణు జి హెచ్ ఎం , డిజే .లింగమూర్తి ఎస్ ఏ (మ్యాథ్స్)బాధ్యతలు నిర్వహిస్తారన్నారు. శుక్రవారం రెండు పరీక్ష కేంద్రాలను సందర్శించి ఇన్విజిలేటర్లకు తగు సూచనలను ఇవ్వడం జరిగిందని పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. శనివారం ఉదయం 8 గంటలకల్లా విద్యార్థులు పరీక్షా కేంద్రం వద్దకు రావాలని అన్నారు. 9 గంటలకు పరీక్ష హాల్లోకి వెళ్లడం జరుగుతుందని 9 గంటల 30 నిమిషాలకు పరీక్ష ప్రారంభం అవుతుందని అన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు
- 1156 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు

**నర్సంపేట మార్చి 13 (ప్రజా జ్యోతి )** నర్సంపేట పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాలు వల్లబ్ నగర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 220 మంది విద్యార్థులు, విస్డం పాఠశాలలో 240 మంది విద్యార్థులు, గీతాంజలి పాఠశాలలో 239 మంది విద్యార్థులు, బాలుర ఉన్నత పాఠశాలలో 140 మంది విద్యార్థులు, పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 197 మంది విద్యార్థులు మోడల్ పాఠశాలలో 120 మంది విద్యార్థులు మొత్తం 1156 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్లు ఎంఈఓ కొర్ర సారయ్య తెలిపారు. ఈ పదవ తరగతి పరీక్షలు నిర్వహణకు 60 మంది వినీజ్ లేటర్లతోపాటు, ముదు స్కాడ్ టీములు పర్యావేక్షించనున్నట్లు తెలిపారు. నర్సంపేట పట్టణంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

- సర్వం సిద్ధం చేసిన అధికారులు

**నల్లబెల్లి, మార్చి13 (ప్రజా జ్యోతి):** పదో తరగతి వార్షిక పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి పరీక్షలు శనివారం ప్రారంభమై ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి మండల కేంద్రంలో పది పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గత ఏడాది ఫలితాలు బాగా వెనుకబడటంతో ఈసారి ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మండలంలో 2025--26 విద్యాసంవత్సరం నిర్వహించే ఎస్సెస్సీ పరీక్షలకు మొత్తం 376 మంది విద్యార్థుల నమోదు జరిగిందని ఎంఈఓ అనురాధ తెలిపారు. మెరుగైన ఫలితాల సాధనకు చర్యలు చేపట్టారు. ఈసారి మండల కేంద్రంలో 2 పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పరీక్షలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. స్కూళ్లలో ఫ్యాన్లు, లైట్లతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చేశామన్నారు ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్ష జరుగుతుంది. పదో తరగతి పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు బాలురు,194 బాలికలు 182 మొత్తం 376 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు గురువారం నుంచి హాల్ టికెట్ల పంపిణీ ఆయా స్కూళ్లలో జరిగింది ఉదయం 9.30 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని. 45 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రం లోకి అనుమతిస్తారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మెరుగైన ఫలితాల సాధన దిశగా.. మండల కేంద్రంలో 2 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇద్దరు చీఫ్ సూపరిం డెంట్లు, ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్లను ఏర్పాటు చేశారు. 21 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. గతేడాది ఎప్పుడు లేనివిధంగా ఉత్తీర్ణతా శాతం ప్రభుత్వ పాఠశాలలో ఈసారి ఫలితాలు బాగుండాలన్న ఆలోచనతో మండల కేంద్రంలో పదవ తరగతి ఫలితాలలో ప్రథమస్థా నంలో ఉండాలని ఇటీవల జరిగిన సమావేశాల్లో అధికారు లకు ఉన్నతాధికారులు సూచించారు. గతేడాది పదవ తరగతి ఫలితాల ప్రభావం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులపై పడింది. దీంతో ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాల నుంచి చాలా మంది విద్యార్థులు తగ్గారు. వీరంతా ప్రైవే టు పాఠశాల వైపు మొగ్గు చూపారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఆటంకం కలగకుండా పరీక్షలు జరుగుతున్న సమయంలో 144 సెక్షన్ విధించినట్లు పరీక్ష జరుగుతున్న కేంద్రాల సమీపం లో పరీక్ష అయిపోయేంత వరకు జిరాక్స్ కేంద్రాలను మూసి వేసే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమ వెంట తెచ్చుకున్న వస్తువులు దాచుకోవడానికి పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక క్లాక్ రూమ్ లను



ఏర్పాటు చేశారు. తొలిసారిగా.. ఈ సంవత్సరం తెలుగు, హిందీ, ఇంగ్లీషు మూడు భాషా పేపర్లు పూర్తయిన రోజునే వాటి పేపర్ వాల్యుయేషన్ చేపట్టనున్నారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని కేంద్రాలలో డ్యూయల్ డెస్కు తప్పనిసరి చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతీ విద్యార్థికి 24 పేజీల బుక్ లెట్ అందజేసి, అందులోనే అన్ని సమాధానాలు రాయాల్సి ఉంటుంది. అబ్జెక్టివ్ ప్రశ్నపత్రాల పంపిణీ విషయంలో ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. ఫిజిక్స్, బయాలజీ పరీక్షకు 15 నిమిషాల ముందు, ఇంగ్లీషు పరీక్షకు ప్రారంభం లోనే తెలుగు హిందీ సోషల్ గణితం పరీక్షల సమయంలో 30 నిమిషాల ముందు ఆబ్జెక్టివ్ పేపర్ అందజేయనున్నారు

## మంత్రి శ్రీధర్ బాబు ప్రోత్బలంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

- సర్ఫ్ అలీప్ సంస్థ సౌజన్యం తో ఏర్పాటు
- ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ పలిమేల





**పలిమెల మార్చి 13 (ప్రజా జ్యోతి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో భారీ పరిశ్రమల మరియు ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రోత్బలంతో సర్ఫ్ అలీప్ సంస్థల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రన్ని శుక్రవారం రోజున పలిమేల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి పలు అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మంథని నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో మంత్రి శ్రీధర్ బాబు మహిళల కోసం సెర్ప్ –అలీప్ సంస్థల భాగస్వామ్యంతో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు పొందడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే దృఢ సంకల్పంతో మంత్రి ప్రత్యేక కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే ఈ సదవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి మండల మహిళలను కోరారు. ప్రస్తుత బ్యాచ్ లో 50 మంది మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మిగితా మహిళలు అప్లై చేసు కంటే గ్రూపులుగా చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేసారు. మండల కేంద్రంలో ఇంత పెద్దఎత్తున మహిళల కోసం కుట్టుమిషన్ శిక్షణకేంద్రం ఏర్పాటుకు రూపకల్పన చేసిన మంత్రి శ్రీధర్ బాబు కి పలిమెల మండల తరుపున మరియు గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి తో పాటు ఏపిఎం రాజలింగు, సీసీ గోమాస రాంబాబు, రాజేందర్, విఓఏ లు మరియు వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు సిబ్బంది మరియు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



**చిట్యాల ( ప్రజా జ్యోతి ) మార్చి 13,** మండలంలోని తిరుమలాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వారు ఎంచుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకుంటారని క్రమశిక్షణ బాధ్యత కలిగి ఉండాలని విద్యార్థులకు హిత బోధన చేశారు ప్రైవేట్ బడులకంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను పిల్లలకు బోధిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీష, ఉప సర్పంచ్ నల్ల అశోక్ , ప్రముఖ రచయిత దాసారపు నరేష్, ఆవుల నాగరాజు, హెచ్ఎం గా విశ్వ శ్రీ, తెలుగు టీచర్ గా స్వేచ్ఛ శృతి, గణితం మాస్టర్ గా రుత్విక్, భువనేశ్వర్, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందును పిచికారి చేసిన సర్పంచ్ యాట సుధాకర్



**చెన్నారావుపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో సర్పంచ్ గా ఎన్నికైనప్పటినుండి గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్న సర్పంచ్ యాట సుధాకర్ గ్రామంలో మురికి కాలువలను తీయించి గురువారం రాత్రి దోమల మందును పిచికారు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సర్పంచ్ గా ఎన్నికైనప్పటి నుండి గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తూ కరెంటు లైన్ సాఫీగా ఉండడం కోసం కరెంటు తీగలకు తగలకుండా చెట్లను సపు చేయడం, మురికి కాలువలు తీయించడం, నల్లాలు లీకైన చోట సరి చేయించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, గ్రామాలలో ప్రతి వీధి వీధికి కరెంటు లైట్లు పెట్టించడం జరుగుతుందని ఇకముందు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవ చేస్తూ వారి మన్ననాలు పొందుతా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హేమాచల క్షేత్రంలో అర్చకుల మధ్య విభేదాలు పరిష్కరిస్తా

- -తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ




**మంగపేట మార్చి 13 ప్రజాజ్యోతి:** మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గత కొంతకాలంగా బ్రాహ్మణ కుల సర్టిఫికెట్లలో వస్తున్న విభేదాలు తన దృష్టికి వచ్చిందని అందుకే మల్లూరు హేమచల లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుని అర్చక ఉద్యోగులతో మాట్లాడనని అన్నారు.శుక్రవారం మంగపేట తహశీల్దార్ కార్యాలయంలో ఈసమస్యపై వినతి పత్రం ఇచ్చిన అనంతరం కార్యాలయ వెలుపల విలేఖరులతో గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ.... మల్లూరు దేవస్తానం అర్చకుల మధ్య విభేదాలు పరిష్కరించడానికే వచ్చినట్లు తెలిపారు.రిటైర్డ్ అర్చకుడు తప్పుడు సమస్యలు సృష్టించడం వలనే అర్చకుల మధ్య విభేదాలు పెరిగాయాని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ అన్నారు. ములుగు కలెక్టర్ ని కూడా కలిసి మెమొరడం ఇచ్చి అర్చకుల మధ్య జరుగుతున్న విషయాన్ని కలెక్టర్ కి వివరిస్తామని చెప్పారు. బ్రాహ్మణ కులంలోని శ్రీ వైష్ణవ, ఆరాధ్య, మాధ్వ, నియోగి శాఖలు బ్రాహ్మణ శాఖ కిందుకే వస్తాయని ఈ ఐదు శాఖల వారు ప్రతినిత్యం సంధ్యావందనంలో శర్మ అని చెప్పు కోవాల్సిందేనని, దేవాదాయ ధర్మాదాయ శాఖ సెక్షన్ 43 కింద రిజిస్టర్ కాబడ్డ దేవాలయంలో ఆగమానుసారంగా దేవాదాయ శాఖ ఉత్తీర్ణులు అయినటు వంటి అర్చకులు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రాహ్మణులు, వైష్ణవులు కలిసి 40 సంవత్సరలుగా పనిచేస్తున్నారని, ఇప్పుడు శాఖ బేధం ఎందుకు వచ్చిందో ఫిర్యాదు చేసినటువంటి వ్యక్తులే సమాధానం చెప్పాలని అన్నారు. భద్రాచలం క్షేత్రం నుండి అక్కడ ఉన్నటువంటి అర్చకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి హడావుడి చేయడం ఏంటి? అని బ్రాహ్మణులు వేరు? వైష్ణవులు వేరా? అని ప్రశ్నించారు.భద్రాచల క్షేత్రంలో రామ్ నారాయణ రామ్ నారాయణ అనే పదాన్ని కల్యాణోత్సవంలో ఉచ్చరించడం వలన భద్రాచలం లో ఉన్నటువంటి బ్రాహ్మణులందరూ ఈ పదాన్ని వ్యతిరేకించారని, వైష్ణవ జాతిని మొత్తం విమర్శించారని గుర్తు చేశారు. అప్పుడు తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర నాయకునిగా మీ వైష్ణవ సాంప్రదాయానికి సహకరించామని ఇప్పటికైనా భద్రాచల అర్చకులు ఆత్మ విమర్శన చేసుకోవాలని, ఇప్పటికే ఆలయాల్లో మరుగున పడుతున్న సాంప్రదాయాలను గౌరవించుకుంటూ దేవాలయాల అభ్యున్నతికి భక్తుల క్షేమం కొరకు సహకరించాలని గంగు ఉపేందర్ శర్మ అన్నారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ దృష్టికి కూడా తీసుకు వెళ్తామని అన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నటువంటి దేవాలయాల్లో ఆగమ శాస్రానికి విరుద్ధంగా ఏ అర్చకుడు కూడా అర్చనాది కార్యక్రమాలు నిర్వహించకూడదని గంగు ఉపేందర్ శర్మ అన్నారు. తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్ మాట్లాడుతూ. ఏ అర్చకుడు అయినా దేవాదాయ చట్టం ప్రకారంగానే అర్చకుల నియామకం ఉంటుందని ఈ విషయంలో హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయస్థానాల జడ్జిమెంట్లు ఉన్నాయని ఇలాంటి చిన్న చిన్న సంఘటనల విషయం లోపల విమర్శలు చేయడం ఘర్షణలు సృష్టించడం తగదని అర్చకులు వైష్ణవ బ్రాహ్మణ సాంప్రదాయం ప్రకారంగా కొన్ని దేవాలయాల్లో ఆ విధమైన ఏర్పాట్లు ఉన్నాయని వేములవాడలో వైష్ణవులు ఉన్నారని, ధర్మపురి క్షేత్రంలో బ్రాహ్మణులు ఉన్నారని, అయినంత మాత్రాన ఎక్కడ ఘర్షణలు లేవని ఈ యొక్క దేవాలయం లోపలనే భద్రాచలం అర్చకులు ఈ దేవస్థాన రిటైర్డ్ అర్చకుడు తప్పుడు సమస్యలు సృష్టిస్తున్నారని ఈ విషయంలో వైష్ణవ పాంచరాత్ర ఆగమ పండితుడు శ్రీ దండి చిన్న జీయర్ స్వామి సమక్షంలోనే తేల్చుకోవడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నామని రత్నాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తణుగుల రత్నాకర్, మలుగు జిల్లా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు ఎల్లప్రగడ సూర్యనారాయణ శర్మ, నాగేశ్వర శర్మ, మణికంఠ శర్మ, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర నాయకులు గూడ వాసుదేవ మూర్తి, ఏడు నూతుల ఈశ్వర్ చంద్, అనిపెద్ది మురళీ మోహన్ శర్మ, రాజీవ్ శర్మ, ముక్కామల వెంకట నారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బాలిక హెచ్ పి వి టీకా వేసుకోవాలి - డాక్టర్ కళ్యాణి



**పలిమెల మార్చి 13 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలాన్ని సందర్శించిన అంబటిపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రీమతి డాక్టర్ కళ్యాణి ప్రతి బాలిక హెచ్ పి వి టీకా ను వేసుకోవాలని శుక్రవారం రోజున బాలికలను ఉద్దేశించి అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా పలిమెల మండల కేంద్రం తో పాటు పంకెన గ్రామంలోని కస్తూర్భా గాంధీ బాలిక విద్యాలయం లను సదర్శించిన అంబటి పెల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యురాలు డాక్టర్ కళ్యాణి బాలికల నుద్దేశించి మాట్లాడుతూ హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ను గురించి వివరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా చూసినట్లైతే గర్భాశయ క్యాన్సర్ ఎక్కువగా ఉంటుందని, దేశ వ్యాప్తంగా చూసినట్లైతే రొమ్ము క్యాన్సర్ శాతం ఎక్కువగా ఉంటుందని ఇది గమనించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య వంతమైన దేశం మరియు రాష్ట్రం ఉండాలంటే ఆరోగ్య కరమైన మహిళా అవసరమని హెచ్ పి వి టీకా కార్యక్రమం చేపట్టి 14 సంవత్సరాలు పూర్తయి 15 సంవత్సరాలు నడుస్తున్న బాలికలకు క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తుగా వేసే టీకాను హెచ్ పి వి టీకా అంటారని, ఇది బాలికలు వేసుకోవడం వలన క్యాన్సర్ వ్యాధి రాకుండా 99% శాతం రక్షణ కవచంగా పనిచేస్తుందని అవగాహన కల్పించి 15 సంవత్సరాలు నడుస్తున్న ప్రతి బాలిక హెచ్ పి వి టీకా వేసుకోవాలని వివరించారు. అదే విధంగా 10 వ తరగతి పిల్లలకు జరగబోయే పబ్లిక్ బోర్డు ఎగ్జామ్స్ ఎలా చదవాలి ఏం తీసుకోవాలినె అంశం పై మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒక క్రమ పద్ధతిలో సమయపాలన పాటించాలని, యోగ, ధ్యానం చేయాలని, హైరానా పడకుండా ప్రశాంతతో ఉండాలని, సాదారణ తేలిక భోజనం తీసుకోవాలని, ద్రవ పదార్థాల పానియాలు తీసుకోవాలని, సరైన నిద్ర పోవాలని, చదివిన వాటిని మళ్ళీ ఒకమారు మననం చేసుకోవాలని, పరీక్ష కేంద్రానికి 10 లేదా 15 నిముషాల ముందుగానే చేరుకోవాలని, ప్రశాంతంగా ఉండి వచ్చిన వాటిని క్లుప్తంగా రాయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి, వైద్య సిబ్బంది సోనాజీ, సత్య నారాయణ, లక్ష్మి, బ్యూల, సుజాత, శ్రీలత, స్వరూప రాణి, స్వప్న, నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# వరుస దాడులతో చిట్యాల పోలీసులు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 13,** చిట్యాల మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. శుక్రవారం మండలంలో అక్రమంగా గుడుంబా విక్రయాలు అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ల పై దాడులు జరిగాయని ఆయన వెల్లడించారు. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన జన్నె నరసయ్య తన ఇంటి వద్ద నిషేధిత గుడుంబా విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు ఎస్సై పి సతీష్ ఏఎస్ఐ సమిరెడ్డి, కానిస్టేబుల్ సందీప్ లు ఐదు లీటర్ల గుడిమను స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేశారు. అలాగే కాళ్ళపల్లి నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న దొడ్ల జగదీష్, ట్రాక్టర్ యజమాని ఆకుల శ్రవణ్ లపై ఇసుక అక్రమ రవాణాకు పాల్పడినందుకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. యువతకు వారి తల్లిదండ్రులకు ఎస్ఐ కీలక విజ్ఞప్తి పరీక్షలు ముగిసిన తరుణంలో విద్యార్థులు యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు వారి పట్ల శ్రద్ధ తీసుకొని మైనర్లకు ఎలాంటి ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు రోడ్లపై మైనర్లు వాహనంపై కనబడితే తక్షణమే కేసులు నమోదు చేస్తామన్నారు. **నీటి వనరుల వద్ద జాగ్రత్త:** వేసవి సెలవుల కారణంగా ఇంటి వద్ద ఉన్న పిల్లలు ఈత కోసం చెరువులు కుంటల వద్దకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండే విధంగా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని అన్నారు. యువత పేకాట గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును బాధ్యతాయుతంగా నిర్మించుకోవాలని పేకాట గంజాయి ఇతర మత్తుపారుదలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలి
- ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్



**చెన్నారావుపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏ ఐ ఎఫ్ డీ ఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) ఆధ్వర్యంలో పాల్గొని రమేష్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఎలాంటి మాస్ కాఫీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వేసవి కాలం కావడంతో విద్యార్థులకు మంచినీరు, ఫ్యాన్లు, లైట్స్, ఏర్పాటు చేయాలని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా యధావిధిగా విద్యార్థులకు హాల్ టికెట్లు అందించాలని అలా ఇబ్బంది పెట్టిన ప్రైవేటు విద్యాసంస్థలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది అలాగే అందుబాటులో విద్యార్థుల ఏదైనా ఇబ్బంది అయినప్పుడు వారికి మెడికల్ కిట్టు, డాక్టర్లను ఏర్పాటు చేయాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు ఐఏఎస్,ఐపీఎస్ డాక్టర్ లుగా ఇంజనీర్స్ గా ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశానికి సేవలందించాలి

- -డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్.




నర్సంపేట మండల పరిధిలో కమ్మ పల్లి,బానోజీపేట, మేదేపల్లి, మాదన్నపేట గ్రామ లా పరిధిలో ఉండే వివిధ జడ్.పి.హెచ్.ఎస్ లో చదువుతున్న పదవ తరగతి చదువుతున్న 100 మంది పేద విద్యార్థులకు ఎగ్జామ్ కి సంబంధించిన ప్యాడ్స్, స్కేల్స్,పెన్స్ కిట్టును అధ్యాపకుల సమక్షంలో ప్రతి ఒక్కరికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాసరపల్లి,భానోజి పేట గ్రామ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్లు,వార్డ్ మెంబర్స్(ఏ ఐ బి ఎస్ ఎస్ ) జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,అనిల్ నాయక్ యువసేన అధ్యక్షుడు వంశీ, సురేష్ ,నర్సంపేట మండల అధ్యక్షుడు ప్రజా కుమార్,లవన్, బాల్రాజ్ సంతోష్ ,సురేష్, బాల్రాజ్, బన్నీ ,మహేందర్,అనిల్ .ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మౌలిక వసతులు కల్పించాలి ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేటలో కవయిత్రి మొల్ల విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం

- బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట మార్చి13 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణంలో తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా శాలివాహన (కుమ్మర) సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్రారపు కుమారస్వామి, నర్సంపేట మండల అధ్యక్షుడు చిల్వూరి బిక్షపతి ల ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల డివైడర్ వద్ద కవయిత్రి మొల్ల విగ్రహ ఏర్పాటుకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధ కవయిత్రి మొల్ల (ఆతుకూరి మొల్లమాంబ) విగ్రహా ఏర్పాటుకు నర్సంపేటలో భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా రామాయణాన్ని తెలుగు భాషలోకి అనువదించిన ఘనత కవయిత్రి మొల్ల కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కవయిత్రి మొల్ల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, మండల అధ్యక్షుడు చెల్వూరి బిక్షపతి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పాలడుగుల శివ, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, కుమ్మర సంఘం నాయకులు రాంనర్సయ్య, ఆవునూరి రామ్మూర్తి, ఆకారపు రాజగోపాల్, పోచంపల్లి రాజ్ కుమార్, సంగెం మహేందర్, లింగాల మాధవ శంకర్, లింగాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- చీఫ్ సూపర్డెంట్ లు ఆలూరి రామచందర్ పున్నెం యాకుబ్ రెడ్డి.
- ఎం.ఈ.ఓ.పాపమ్మ.



**చెన్నారావుపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండలం లోని పదవ తరగతి పరీక్ష సెంటర్లను చీఫ్ సూపర్డెంట్ లు ఎం.ఈ.ఓ పరిశీలించడం జరిగింది.ఈ పదవ తరగతి వార్షిక పరీక్షలకు మండలం నుండి మొత్తం 448 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.ఈ పరీక్షలకు బాలురు 211మంది బాలికలు 237 మంది విద్యార్థులు హాజరు కానున్నారు.ఈ మండలం లో అమీనాబాద్ మోడల్ పాఠశాలలో270 మంది విద్యార్థులు మరియు చెన్నారావుపేట హైస్కూల్ యందు 178 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు.మోడల్ స్కూల్ అమీనాబాద్ యందు 13 మంది ఇన్విజిలేటర్ లు చెన్నారావుపేట హైస్కూల్ యందు 9 మంది ఇన్విజిలేటర్ లు హాజరు కానున్నారు అని మండల విద్యాశాఖ అధికారిణి మానుపాటి పాపమ్మ తెలిపారు. పరీక్ష నిర్వహణ పై ఇన్విజిలేటర్ లకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించడం జరిగింది. పరీక్ష కేంద్రం లలో అన్ని ఏర్పాట్లను త్రాగునీటి వసతి,కరెంట్,ఫర్నిచర్,శానిటేషన్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో చీఫ్ సూపర్డెంట్ లు యాకుబ్ రెడ్డి రామచందర్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లు వేముల కిషోర్ ,అశోక్ మరియు ఇన్విజిలేటర్ లు పోలేపల్లి రవి , ఇల్ల సూరయ్య , తగరం యాకయ్య,సుష్మా,పద్మ, వెంకటేశ్వర్లు, రాజు, అనురూప,సరోజ,కిరణ్ కుమార్, కార్తీక్, మహమ్మద్ జార,ప్రత్యూష మరియు సీఆర్పీ సంపత్, బాలు,శిల్ప, స్వామి ఆఫీసు సిబ్బంది గుల్లపెల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల,కళాశాలకు నూతన భవనాలు నిర్మించాలి

- ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతి

**వెంకటాపురం,మార్చి 13 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం విద్యార్థుల బోధనకు పాఠశాల,కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం,తుడుం దెబ్బ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావుకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ..వెంకటాపురం మండలంలో గిరిజన బాలికలకు గురుకుల పాఠశాల,కళాశాల



మంజూరై మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ భవనాలు నిర్మించకపోవడం వలన ఆదివాసి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.వాజేడులో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో 250 మంది విద్యార్థులు చాలీచాలని గదుల్లో ఇరుకు ఇరుకుగా కూర్చోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.జూన్ లో మొదలయ్యే అకాడమిక్ ఇయర్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉందని,ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏజెన్సీ ప్రాంత కళాశాల,పాఠశాలకు నిధులు మంజూరు చేసి భవన నిర్మాణాల చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర నాయకులు పూణెం రామచంద్రరావు,తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు కార్యదర్శి కుచ్చింటి చిరంజీవి పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసం తో పరీక్షలు వ్రాయాలి



**చెన్నారావుపేట మార్చి 13 (ప్రజాజ్యోతి)**చెన్నారావుపేట హైస్కూల్ యందు పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులకు ములక సాంబయ్య శిల్పా జగదీష్ కవి గారు విద్యార్థులతో మాట్లాడుతూ ధైర్యం గా పరీక్షలు వ్రాయాలి అని తెలిపారు .అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ఓ.ఎం.ఆర్.మరియు ఆన్సర్ బుక్ లెట్ ను మరియు సరి చేసుకుంటూ అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలని ఆత్మ విశ్వాసం ను వారిలో నింపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ టీచర్ పోలేపల్లి రవి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి 1116 రూపాయలు బహుమతి గా ఇస్తానని తెలిపారు. ఆతర్వాత విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రవి కిషోర్, ఉమాదేవి,,రజిని,అనుపమ,శ్రీనివాస్ రెడ్డి, తన్విర్ ,మంజుల ఆఫీసు సిబ్బంది గుల్లపెల్లి రాజశేఖర్ సీఆర్పీ లు సంపత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్నా అనే పదానికి "జీజుల మల్లేశం" నిలువెత్తు నిదర్శనం..!

- మల్లేశం పార్థివదేహానికి పూలమాల ఉంచి నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు టి.రాజేశ్వర్రావు,దేవేందర్ రెడ్డి



**సంగెం,మార్చి13(ప్రజాజ్యోతి):**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు సంగెం గ్రామ మాజీ అధ్యక్షుడు జీజుల మల్లేశం శుక్రవారం రోజున స్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే టి.రాజేశ్వర్ రావు,వరంగల్ జిల్లా మాజీ జిల్లా అధ్యక్షుడు దొంతి దేవేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి మల్లేశం పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడొద్దు అండగా ఉంటామని తెలిపారు.పరామర్శించిన వారిలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం),ఎల్గుర్ రంగంపేట గ్రామ సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి,నాయకులు చేరాలు,రాజు,నరేష్,కుమారస్వామీ,తదితరులు ఉన్నారు

## నేటి నుండి పది పరీక్షలు

- - మండలంలో 530 మంది విద్యార్థులు..
- - పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు: ఎంఈఓ బిక్షపతి

**పర్వతగిరి, మార్చి 13 (ప్రజాజ్యోతి)** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా మండలంలోని పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సహాయం వంటి అవసరమైన సదుపాయాలు కల్పించినట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) బిక్షపతి తెలిపారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా హాల్‌టికెట్‌తో సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పర్వతగిరి మండల పరిధిలోని ప్రభుత్వ, గురుకుల, ట్రైబల్, కస్తూర్బా బాలికా విద్యాలయాలు మరియు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మొత్తం 530 మంది విద్యార్థులు ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. వీరిలో 217 మంది అబ్బాయిలు, 313 మంది అమ్మాయిలు ఉన్నారు. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు.పాఠశాలల వారీగా విద్యార్థుల వివరాలుజెడ్పీఎస్ఎస్ పర్వతగిరి – 81 మంది (52 అబ్బాయిలు, 29 అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ ఎనుగల్ – 6 మంది (2 అబ్బాయిలు, 4 అమ్మాయిలు) టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (గర్ల్స్) జూనియర్ కాలేజ్ పర్వతగిరి – 75 మంది (అన్ని అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ కొంకపాక – 13 మంది (8 అబ్బాయిలు, 5 అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ గుంటూరుపల్లి – 10 మంది (7 అబ్బాయిలు, 3 అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ చింతనెక్కొండ – 7 మంది (2 అబ్బాయిలు, 5 అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ చౌటపల్లి – 11 మంది (7 అబ్బాయిలు, 4 అమ్మాయిలు) లయోలా హైస్కూల్ పర్వతగిరి – 22 మంది (13 అబ్బాయిలు, 9 అమ్మాయిలు) విజ్ఞాన భారతీ విద్యాలయం – 15 మంది (7 అబ్బాయిలు, 8 అమ్మాయిలు)జెడ్పీఎస్ఎస్ గోపనపల్లి – 3 మంది (అన్ని అమ్మాయిలు) కేజీబీవీ పర్వతగిరి – 38 మంది (అన్ని అమ్మాయిలు) ఆర్డీఎఫ్ రొల్లకల్ హైస్కూల్ – 25 మంది (14 అబ్బాయిలు, 11 అమ్మాయిలు)టీఎస్ఎంఎస్ పర్వతగిరి – 55 మంది (38 అబ్బాయిలు, 17 అమ్మాయిలు) ఆర్డీఎఫ్ కల్లెడ హైస్కూల్ – 70 మంది (48 అబ్బాయిలు, 22 అమ్మాయిలు) ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్) పర్వతగిరి – 80 మంది (అన్ని అమ్మాయిలు)ప్రభుత్వ టీవీఏ హెచ్ఎస్ బాయ్స్ పర్వతగిరి – 19 మంది (అన్ని అబ్బాయిలు) విద్యార్థులు పరీక్షల సమయంలో నియమ నిబంధనలు పాటించాలని, సెల్‌ఫోన్లు లేదా ఇతర నిషేధిత వస్తువులు తీసుకురావద్దని అధికారులు హెచ్చరించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎంఈఓ బిక్షపతి తెలిపారు.

